క్లుప్తంగా

భూములు కోల్పోతున్న రైతులతో ఆర్డీఓ సమావేశం



మాట్లాడుతున్న ఆర్డీఓ రమణారెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజార్వాయర్ లిఫ్ట్‌లో భూములు కోల్పోతున్న రైతులతో గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన భూముల కోల్పోతున్న రైతుల వివరాలు, భూపరిహారం వివరాలను రైతులకు వివరించారు. రైతులు తమకు సరైన భూపరిహారం అందించాలని ఆర్డీఓను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఏఎమ్మార్పీ డీఈ నాగయ్య, రైతులు పాల్గొన్నారు.

బీసీలు బహుజన రాజ్యం సాధించుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : బీసీలు బహుజన రాజ్యం సాధించుకోవాలని సామాజిక వేత్త డాక్టర్ జాడి రాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సామాజిక వేత్త కొరివి కృష్ణస్వామి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కోకన్వీనర్ జయరాజు, నాయకులు మురళీయాదవ్, జ్వాల వెంకటేశ్వర్లు, ఈశ్వరాచారి, రాములు ఉన్నారు.

చెకుముకిలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నందిని, శివాని, సోనిలు రాష్ట్ర స్థాయి సైన్స్ చెకుముకి పోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఆర్.నాగేశ్వర్‌రావు గురువారం విద్యార్థినులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వినయ్‌రెడ్డి

పెద్దవూర : నియోజకవర్గంలోని ప్రభుత్వ వసతిగృహాలు, కేజీబీవీలు, గురుకులాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి చేస్తున్న కృషి చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పులిచర్ల ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి సొంత ఖర్చులతో ఉచితంగా అందించిన దుప్పట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా హాస్టళ్లలో చదువుకుంటున్న 7300మంది విద్యార్థులు చలితో పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో చూసి దుప్పట్లు అందజేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగయ్య, మాజీ ఎంపీటీసీ సత్తయ్య, మాజీ ఉప సర్పంచ్ చాపల వెంకట్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గున్నమోని లక్ష్మయ్య, నాయకులు ఇంద్రకంటి వెంకట్‌రెడ్డి, సత్యం, రామలింగం, నర్సింహ, ఆంజనేయులు, గణేష్, లాల్‌మహ్మద్, ముత్యంరెడ్డి, కొండల్ పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నంద్యాల ఎలిషారావు

హాలియా : పట్టణంలో నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు, తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు నంద్యాల ఎలిషారావు ఆధ్వర్యంలో గురువారం గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల ఫెలోషిప్ కమిటీ, గ్రాండ్ సెమీ క్రిస్మస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు హాజరైయ్యారు. ముందుగా బాల ఏసు జన్మదిన వేడుకలు, ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో వర్తమానికులు రెవరెండ్ డాక్టర్ ఆండ్రూస్, పోలే డేవిడ్, స్టీరింగ్ కమిటీ ఉపాధ్యక్షుడు పెద్దమాము రాజు, కోశాధికారి జంగాల సైదులు, దైవ సేవకులు పెద్దవూర మండల ఫెలోషిప్ అధ్యక్షుడు గడుసు రవికుమార్, జనరల్ సెక్రటరీ చంటి, తిరుమలగిరి మండల అధ్యక్షుడు డేవిడ్‌నాయక్, కోశాధికారి కందుల సామేలు, పల్లపు సూర్యానారాయణ, హేసన్నా, చర్చి పాస్టర్ ఏసన్న, ఏసుచరణ్, అలుగుల లక్ష్మారెడ్డి, మేదరి రాజేపాల్, గడ్డమీది మోషే, కోట మిల్కి, రాజ్, పిలిప్, సురేష్ ఉన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దవూర : ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేను పారదర్శకంగా నిర్వహించి, పరిశీలనను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం మండలంలోని బట్టుగూడెం, పెద్దవూరలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని అకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 18004251442కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ప్రజలు, సర్వే బృందాలకు ఏవైనా సందేహాలు తలెత్తినా, సాఫ్ట్‌వేర్ సమస్యలు ఉత్పన్నమైనా తక్షణమే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఈ-జిల్లా మేనేజర్‌కు తెలియజేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన సమయంలో దరఖాస్తుదారులు లేకుంటే పాక్షికంగా వివరాలను అప్‌లోడ్ చేయాలని, దరఖాస్తుదారుడికి సమాచారం అందించి అందుబాటులో ఉన్నప్పుడు ఫొటోతో సహా పూర్తి డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలని సర్వే బృందాలకు సూచించారు. ఈ సందర్భంగా సర్వేను పూర్తి చేసిన దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి అప్‌లోడ్ చేసిన వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. ఆమె వెంట గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీఓ మానే ఉమాదేవి తదితరులు ఉన్నారు.



పెద్దవూర : బట్టుగూడెంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



పెద్దఅడిశర్లపల్లి : ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ త్రిపాఠి

మెరుగైన వైద్యసేవలు అందించాలి

పెద్దఅడిశర్లపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను పరిశీలించి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్యులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నర్సులు లేరన్న విషయం తెలుసుకున్న కలెక్టర్ వెంటనే నర్సును ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. స్టాఫ్ నర్సులు స్థానికంగా నివాసం ఉండేలా నివాసగృహాన్ని నిర్మించేలా ప్రతిపాదనలు పంపించాలన్నారు. అనంతరం మండలంలోని పోతిరెడ్డిపల్లిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఆమె వెంట గృహ నిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, ఆర్డీఓ రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ చంద్రమౌళి తదితరులున్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు ఘన సన్మానం



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు

హాలియా : జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలో స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పెన్షనర్స్ డే ప్రాముఖ్యత గురించి వివరించి సామాజిక సేవలో భాగంగా చేపట్టిన సేవలను వివరించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సీనియర్ ఉద్యోగులు ఎస్.యాదగిరి, సీహెచ్ పుల్లయ్య, కంచర్ల భాస్కర్‌రెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ఆర్.గొనియానాయక్, బి.సత్తయ్య, కె.విజయలక్ష్మిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పెన్షనర్ల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాంపాటి పాండరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా బాధ్యులు వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, కీసర యుగేంధర్‌రెడ్డి, ఆంజనేయులు, నూనె రంగయ్య, పుల్లారెడ్డి, రామలింగయ్య, అన్మిరెడ్డి, వెంకటేశం, రాములు, కేశవరెడ్డి, నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, దైవప్లాచారి ఉన్నారు.

ఆర్ఐపై ఆర్డీఓకు ఫిర్యాదు

పెద్దఅడిశర్లపల్లి : మండల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ క్రాంతికుమార్ మిస్సింగ్ భూమిని సరిచేయడానికి రూ.50వేలు లంచం తీసుకుంటున్నారని అతడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మండలంలోని ఎర్రగుంటతండాకు చెందిన రైతు రమావత్ పాండు గురువారం స్థానికంగా ఆర్డీఓ రమణారెడ్డికి ఫిర్యాదు చేశాడు. గత నెల నవంబర్ 19న ఈ విషయంపై తహసీల్దార్‌కు వినతిపత్రం సైతం అందజేశామని, దీంతో తహసీల్దార్ స్పందించలేదని రైతు ఆర్డీఓకు విన్నవించాడు. అందుకు ఆర్డీఓ స్పందించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఆర్‌పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి



సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్‌పీలు

మిర్యాలగూడ టౌన్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెప్మా రిసోర్స్‌పర్సన్లకు వేతనాలను పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జాజుల చంద్రకళ మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్‌పీలకు చాలీచాలని వేతనాలను అందిస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌పీలకు ఒకే రకమైన డ్రస్ కోడ్‌ను అమలు చేయాలని, ఆర్‌పీలకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, రెగ్యులర్‌గా ప్రతి నెలా వారి ఖాతాల్లో వేతనాలను జమ చేయాలని డిమాండ్ చేశారు. స్వయం సహాయ సంఘాలు, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్, దివ్యాంగుల సంఘాలు, బుక్ కీపింగ్, బ్యాంకు లింకేజీ రుణాలు తదితర అన్నీ రకాల పనులను ఆర్‌పీలతో చేయిస్తున్నారని అన్నారు. కొత్తకొత్త సర్వేలతో ఆర్‌పీలపై అదనపు భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్‌పీలు కె.రజిత, షాజహా, కళావతి, సరిత తదితరులున్నారు.

దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి



హాలియాలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

హాలియా : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించి, ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అన్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అంబేడ్కర్ పట్ల బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు ఉన్న అసహనాన్ని అమిత్‌షా వ్యక్తం చేశారన్నారు. అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పారని అన్నారు. దుర్మార్గమైన, దారుణమైన అహంకార చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దైద శ్రీను, జిల్లా నాయకులు దుబ్బ రామచంద్రయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు కోరే రమేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ, కేవీపీఎస్ జిల్లా నాయకులు దంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కె బషీర్, జగదీశ్, పాదిల వెంకన్న, మేకల వెంకన్న, పండు, రవినాయక్, సతీష్, అరవింద్, శివ ఉన్నారు.

కేంద్ర హోం మంత్రి వ్యాఖ్యలు సరికాదు

కొండమల్లేపల్లి : కేంద్ర మంత్రి అమిత్‌షా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు యేకుల సురేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా హోంమంత్రి అంబేడ్కర్‌ను హేళన చేసే విధంగా మాట్లాడడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

మిర్యాలగూడ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌ను పార్లమెంట్‌లో అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని మోదీ ప్రభుత్వం మార్చడానికే అమిత్‌షా అంబేడ్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడారని, భారత రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడి పదవులను అనుభవిస్తూ రాజ్యాధికారాన్ని చేతుల్లో పెట్టుకొని రాజ్యాంగాన్ని రాసిన అంబేడ్కర్‌ను అవహేళన చేసి మాట్లాడడం బీజేపీ ప్రభుత్వానికి దళితుల పట్ల ఉన్న దురుద్దేశం బయటపడిందన్నారు. అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. సమావేశంలో జంగిలి లింగయాదవ్, చాంద్ పాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి



మిర్యాలగూడ అర్బన్ : కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 26న నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, దామరచర్ల మండల కార్యదర్శులు ఎండీ.సయ్యద్, లింగానాయక్, నాయకులు వల్లంపట్ల వెంకన్న, సేమియం, ఎర్రబోతు పద్మ, అంజమ్మ, రహీం తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

దేవరకొండ : సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నల్లగొండలో ఈనెల 30న నిర్వహించే పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అంజయ్యనాయక్ అన్నారు. గురువారం మండలంలోని రేగ్యాతండా గ్రామంలో జరిగిన గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశం స్వాతంత్రం పొందిన తర్వాత దేశంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. సమావేశంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు రమావత్ మోతిలాల్, వెంకట్‌రామ్, పాండు, వినోద్, జగన్, తిరుపతి తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలి



గుర్రంపోడు : సర్వే పత్రాలను పరిశీలిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

గుర్రంపోడు : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి, మండల ప్రత్యేక అధికారి వి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రోజు 50ఇళ్లు సర్వే చేయాలని, ఉదయం ఏడు గంటలకు సర్వేలో పాల్గొనాలన్నారు. మండలానికి నాలుగు టీంలుగా విభజించి మండల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. మండలంలో సర్వేను త్వరితగతిన పూర్తి చేసి జిల్లాలో మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ శైలజ, ఏఈ పీఆర్ శ్రీనివాసరావు, ఏపీఓ గోపాల్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా సాగుతుందన్నారు. సర్వే చేస్తున్న ఉద్యోగులు జాగ్రత్తగా యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.

కేజీబీవీలో బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలి



మిర్యాలగూడ : కేజీబీవీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



హాలియా : ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

మిర్యాలగూడ : సమగ్ర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థినులకు బోధన సక్రమంగా జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. గురువారం మండలంలోని అవంతీపురం కేజీబీవీ పాఠశాల ఎదుట విద్యార్థులతో కలిసి సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెతో కేజీబీవీల్లో విద్యార్థులకు విద్యాబోధన అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ముడావత్ జగన్‌నాయక్, కుర్ర సైదానాయక్, వేములపల్లి, దామరచర్ల మండలాల కార్యదర్శులు పుట్ట సంపత్, ధీరావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : కేజీబీవీలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విద్యార్థినులకు తరగతుల నిర్వహణ జరిగేలా చూడాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లవెల్లి జగదీష్, కోరె రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ ఎదుట విద్యార్థినులతో కలిసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. విద్యార్థినుల జీవితాలతో చెలగాటం ఆడుకోకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించి తరగతులు నిర్వహించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో వర్షిత్, సంతోషం, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

త్రిపురారం : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించి విధుల్లోకి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని కస్తూరిబా గాంధీ పాఠశాలల ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరకొండ : సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తుండడంతో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యాబోధన నిలిచిందని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించి బోధన జరిగేలా చూడాలని గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రాజేష్, చరణ్, మాధవి, శారద, వినోద, తదితరులున్నారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేష్ అన్నారు. గురువారం పట్టణంలో కేజీబీవీ ఉపాధ్యాయులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపి ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడారు. సుప్రీం కోర్టు తెలియజేసిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం అంటూ వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు వర్షిత్, సంతోష, విద్యార్థులు ఉన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పాండురంగారావు

చింతపల్లి : విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మర్రు పాండురంగారావు కోరారు. తెలంగాణ పునరుద్ధనీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని తీలేడు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో పెట్రోలియం, బొగ్గు, గ్యాస్ వంటి ఇంధనాలు దొరకని పరిస్థితి ఉంటుందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఇళ్లు, పాఠశాలలపై సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సోలార్ ఎనర్జీ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గడ్డం సురేందర్, మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, ఎస్ఎంసీ చైర్మన్ మొరుపోజు రాజేశ్వరి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏబీవీపీ మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



చింతపల్లి : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

చింతపల్లి : సిద్దిపేటలో ఈనెల 23నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఏబీవీపీ నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, సన్నాయిల మహేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. సిద్దిపేటలో 23, 24, 25తేదీల్లో జరిగే సభల్లో తెలంగాణలో నెలకొన్న విద్యారంగ, నిరుద్యోగ సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టి ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. సభలకు విద్యార్థులు, మేధావులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమా, మహేష్, శ్రీకాంత్, హరీష్, అరుణ్, అఖిల, శివాని, కళ్యాణి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : సిద్దిపేటలో ఈనెల 23నుంచి 25వ తేదీ వరకు జరిగే ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏబీవీపీ నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచంద్, కార్తీక్ కోరారు. గురువారం మండల కేంద్రంలో శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మహాసభలకు విద్యార్థులు, ఏబీవీపీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎంఎస్ఎఫ్ కమిటీ ఎన్నిక

చింతపల్లి : మండల కేంద్రంలో ఎంఎస్ఎఫ్ మండల కమిటీ సమావేశాన్ని దేవరకొండ ఇన్‌చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కె.రమేష్, ఉపాధ్యక్షుడిగా అఖిల్, ప్రధాన కార్యదర్శులుగా ఎం.సంపత్‌కుమార్, కార్యదర్శిగా పి.శివమణి, మండల మహిళా అధ్యక్షురాలిగా అంకూరి అఖిల, ఉపాధ్యక్షురాలిగా ఆదిమల్ల శైలజ, కార్యదర్శిగా అఖిల, ప్రధాన కార్యదర్శిగా మాధవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో అడ్వకేట్ చెన్నయ్య, నల్లగొండ జిల్లా సమాచార హక్కు కార్యదర్శి వెంకటేశ్వర్లు, నల్ల సురేష్, నల్ల భాస్కర్ పాల్గొన్నారు.

బియ్యం వ్యాపారి అరెస్ట్

అడవిదేవులపల్లి : అక్రమంగా బియ్యం విక్రయిస్తున్న ఓ వ్యాపారిని మండల పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలంలోని సీత్యాతండాకు చెందిన ధనావత్ జైపాల్ మాటూరు గ్రామం నుంచి ఆటోలో బియ్యం తరలిస్తున్నాడు. నమ్మదగిన సమాచారం మేరకు అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం వద్ద ఆటోను తనిఖీ చేయగా మాటూరు నుంచి దాచేపల్లికి బియ్యం తరలిస్తున్నట్లు అంగీకరించాడు. అతడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

మాల మహానాడు నాయకుల అరెస్ట్

నాగార్జునసాగర్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ గురువారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన స్థానిక మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి కోటేశ్వర్‌రావు మాట్లాడారు. అసెంబ్లీకి వెళ్లే వారిని ప్రభుత్వం పోలీసుల చేత ముందస్తుగా అరెస్ట్ చేయించడం హేయమైన చర్య అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బత్తుల ప్రకాశ్, భూపతి, ఆనంద్‌పాల్, రాజకుమార్ ఉన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాలమహానాడు స్థానిక నాయకులను టూ టౌన్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న తమను అరెస్టు చేయడం దారుణమన్నారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు తాళ్లపల్లి రవి, నరేష్, స్వర్ణలత తదితరులున్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మిర్యాలగూడ టౌన్ : టైలరింగ్‌లో అనుభవం కలిగిన మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మైనార్టీ వెల్ఫేర్ శాఖ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగులైన ముస్లిం, సిక్కు, బుద్దీస్ట్, జైన్స్, పర్షిన్, నిరుపేదలు, ఒంటరి మహిళలకు అవకాశం ఉందన్నారు. దరఖాస్తులు చేసుకునే వారికి తెల్ల రేషన్‌కార్డు, ఫుడ్ సెక్యూరిటీకార్డు తప్పనిసరిగా ఉండాలని, అవి లేనివారు ఆదాయ ధ్రువీకరణ పత్రమైనా ఉండాలన్నారు. 18నుంచి 55ఏళ్ల వయస్సు వారు అర్హులని, అదే విధంగా గుర్తింపు పొందిన శిక్షణ సంస్థతో పాటు టైలరింగ్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. గత ఐదేళ్లల్లో ఎలాంటి ప్రభుత్వం నుంచి లబ్ది పొంది ఉండరాదన్నారు. దరఖాస్తులు చేసుకునే వారు కనీస విద్యార్హత 5వ తరగతి ఉండాలన్నారు. పూర్తి వివరాలకు మెప్మా విభాగం టీఎంసీ పాతేపాక బక్కయ్య 9701385639ను సంప్రదించాలన్నారు.

వృద్ధులకు బెడ్ షీట్లు పంపిణీ

చింతపల్లి : మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామంలో శ్రీసాయిశాంతి సహాయ సేవా సమితి, వాసవీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గురువారం 48మంది వృద్ధులకు దుప్పట్లు, ప్రోటీన్ ఫుడ్‌ను శ్రీసాయిశాంతి సహాయ సేవా సమితి చైర్మన్ ఎర్రం పూర్ణశాంతిగుప్తా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. నిరుపేద వయోవృద్ధులను ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలూ ఆదుకోవడానికి ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో భాస్కర్ గుప్తా, సరాబు రవిగుప్తా, జి.భాస్కర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

దేవరకొండ : ప్రతిఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరీ శ్రీశైలంయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెండేయ స్వామి ఆలయ ఆవరణలో తనసొంత ఖర్చులతో కౌన్సిలర్ బోర్ వేయించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, వనం చంద్రమౌళి, వనం సుజాతజగదీశ్వర్, మస్న మణిదీప్, చేరిపల్లి ఎల్లయ్య, పగిడిమర్రి సతీష్, చంద్రమౌళి, సైదులు, సురేందర్, తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల గ్రామానికి చెందిన పోలగాని సందీప్ ఈనెల 16, 17తేదీల్లో నల్లగొండలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి కబడ్డీ టీంకు ఎంపికై నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లెనిన్‌బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 27నుంచి 30వతేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లా నుంచి పాల్గొననున్నట్లు తెలిపారు.